ప్రజాశక్తి

గురువారం 8 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్.షర్మిల

జగన్‌ను ఇంటికి పంపేందుకు

ప్రజలు సిద్ధం.!

- వైసిపి, టిడిపిలకు వేసే ఓట్లు బిజెపి ఖాతాలోకే చేరతాయి..
- స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడుతున్నారు..
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతి పక్షంలో ఉన్న టిడిపిలు తమ స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయని, రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకూ వేసే ఓట్లు బిజెపి ఖాతాలోకే చేరతాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో జగన్ ఇప్పుడు సిద్ధం అంటున్నారని, రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టేందుకు ▶ 2లో

9, 10 తేదీలలో 'ప్రకాశం బాలోత్సవం'

3లో ▲

322 పోస్టులకు డిఎస్‌సి పరీక్షలు

- 12 నుంచి 22 వరకు దరఖాస్తుల స్వీకరణ
- మార్చి 15 నుంచి 30 వరకు పరీక్షల నిర్వహణ
- ఏప్రిల్ 7న ఫలితాలు..
- ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎట్టకేలకు ఐదేళ్ళ తరువాత డిఎస్‌సి నోటిఫికేషన్‌ను విడుదల అయింది. రాష్ట్రవ్యాప్తంగా 6100 పోస్టులతో ఎపి డిఎస్‌సి 2024ను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం విడుదల చేశారు. ప్రకాశం జిల్లాలో 322 పోస్టులకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహించనున్నారు. రోస్టర్ పాయింట్ తయారు చేసే పనిలో జిల్లా విద్యా శాఖాధికారులు నిమగ్నమయ్యారు.

ఎన్నికల వేళ వైసిపి ప్రభుత్వం డిఎస్‌సి 2024ను ప్రకటించింది. గత నాలుగున్నర ఏళ్ళుష్ణుగా ఊరించిన నోటిఫికేషన్ విడుదల కావటంతో నిరుద్యోగులలో కొంత ఉత్సాహం కనిపించినా తక్కువ పోస్టులతో ప్రకటించటం పట్ల అసహనం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో 25 వేల పోస్టులకు పైగా ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి, యువజన సంఘాలు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 6100 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయటం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. డిఎస్‌సి పోస్టులకు ఈనెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మార్చి 15 నుంచి 30 వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహించి ఏప్రిల్ 7న తుది ఫలితాలు ప్రభుత్వం విడుదల చేయనుంది.

322 పోస్టులకు..

ప్రకాశం జిల్లాలో 322 పోస్టులకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లా విద్యా శాఖాధికారులు సుమారు 360 పోస్టులకు పైగా అవసరమని ప్రభుత్వానికి నివేదికలు పంపారు. అయితే కొన్ని పోస్టుల సర్దుబాటు నేపథ్యంలో 322 పోస్టులకు పరీక్షలు నిర్వహించనున్నారు. నోటిఫికేషన్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు ఒక్కటీ లేకపోవటం గమనార్హం. 322 పోస్టులలో ఫిజికల్ ఎడ్యుకేషన్ 68, స్కూల్ అసిస్టెంట్ సోషల్ 28 పోస్టులు, బయలాజికల్ సైన్స్ 38, ఫిజికల్ సైన్స్ 8 పోస్టులు, ▶ 2లో

రేపల్లెలో బుధవారం రాత్రి 8 గంటల వరకు పోలీస్‌స్టేషన్‌లోనే ఆశావర్కర్లు

అవగాహన సదస్సుకొస్తే అరెస్టు చేశారు..

- 'చలో విజయవాడ'కు వెళతారని ఆశాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- స్టేషన్‌లో రాత్రి వరకు నిర్బంధం

3లో ▲

జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు 'సిద్ధం'.!

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధమా లేక ఇసుక దోపిడీ, మైనింగ్ మాఫియా కోసం సిద్ధమా? చెప్పాలన్నారు. ప్రజలు మాత్రం మిమ్మల్ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నా రని చెప్పారు. జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం షర్మిల బాపట్ల పట్టణంలో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన బహిరంగ సభలో షర్మిల ప్రసంగించారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లవుతున్నా రాష్ట్రం ఏ రంగంలోనూ అభివృద్ధి సాధించలేదన్నారు. ప్రత్యేక హోదా వస్తే ఏపీకి మేలు జరిగేదన్నారు. కానీ ఈ పదేళ్లలో అటు చంద్రబాబు పాలనలో గానీ, ఇటు జగన్ పాలనలో గానీ కేంద్రం నుంచి ప్రత్యేక హోదా సాధించలేదన్నారు. దీంతో మనకు రాజధాని లేదని, పోలవరం లేదని, పరిశ్రమలు లేవని, ఉద్యోగాలు లేకుండా పోయాయన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనిషి అని, జనంలో ఉండేవారని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు ఏమి కావాలో గుర్తించి అవి చేసేవారన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్ కోటలు కట్టుకొని అందులోనే ఉంటూ బయటకు రావడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. సభలో మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు, కాంగ్రెస్ పార్టీ నేతలు కెవిపి రామచంద్రరావు, రాజు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

322 పోస్టులకు డిఎస్‌సి పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

మ్యాథ్స్ 91, ఇంగ్లీషు 76, తెలుగు 8, హిందీ 4 పోస్టులు ఉన్నాయి.

డిఎస్‌సి షెడ్యూల్ ఇదీ..

ఏపి డిఎస్‌సి 2024కి సంబంధించి ఈనెల 12 నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. మార్చి 5 నుంచి హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. డిఎస్‌సి పరీక్షలు మార్చి 15 నుంచి 30 వరకు రెండు సెషన్లలో జరగనున్నాయి. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరగనున్నాయి. డిఎస్‌సి ప్రాథమిక కీ మార్చి 31న విడుదల చేసి ఏప్రిల్ 1 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఏప్రిల్ 2న తుది కీని విడుదల చేసి ఫలితాలను ఏప్రిల్ 7వ తేదీ ప్రకటించనున్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గంలో నీటి సమస్యను పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు డిమాండ్ చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ శ్రీకాంత్‌ను బుధవారం కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ నీటి సమస్యపై ప్రభుత్వం రూ. 30 కోట్లు విడుదల చేయలేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. నీటి ట్యాంకర్లు ఆపివేయడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్, షేక్ మస్తాన్‌వలి, దొంతా వెంకట్రావు గౌడ్, కిశోర్, తోటా మహేష్ నాయుడు, కంచర్ల సత్య నారాయణ గౌడ్, మంత్రూ నాయక్ పాల్గొన్నారు.

కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-పొదిలి

నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డిని మాదాలవారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు ఆనికాళ్ళ ఈశ్వర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దుగ్గంపూడి శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి, గుంటూరి శ్రీనివాసరెడ్డి, గుంటూరి కోటిరెడ్డి పాల్గొన్నారు.

తహశీల్దార్ల నియామకంలో రాజకీయం

మూడు రోజుల్లో ఇద్దరు మార్పు

ప్రజాశక్తి-శింగరాయకొండ

తహశీల్దార్ల నియామకం విషయంలో వైసిపి రాజకీయం చేస్తుంది. ప్రస్తుతం రెవెన్యూ శాఖలో జరుగుతున్న బదిలీలు రాజకీయ బదిలీలా లేక ఎన్నికల నిబంధనల బదిలీలా అర్థం కావటం లేదని అధికారులు చర్చించుకుంటున్నారు. తమకు అనుకూలమైన అధికారి కోసం కొందరు వైసిపి నాయకులు తహశీల్దారు నియామకం విషయంలో రాజకీయంతో ముడిపెట్టి ఆడుకుంటున్నట్లు చర్చ సాగుతుంది. గతంలో ఇక్కడ తహశీల్దారుగా పనిచేస్తున్న ఉష పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమె కొన్ని భూముల విషయంలో అధికార పార్టీకి సహకరించలేదన్న చర్చ సాగింది. ఈ విషయాన్ని ఇటీవల వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ దృష్టికి వైసిపి నాయకులు తీసుకెళ్లారు. అనుకూలమైన తహశీల్దారును వేయిస్తామని మంత్రి వైసిపి నాయకులకు చెప్పాడు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకు శంకాల రామయ్యను శింగరాయకొండ తహశీల్దారుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రామయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అయితే రామయ్యను మార్చాలని కొందరు అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లాకు చెందిన జయప్రసాద్ రావు శింగరాయకొండ తహశీల్దారుగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మూడు రోజుల్లో ఇద్దరు తహశీల్దారు మార్పు జరగడంపై పెద్ద చర్చ నడుస్తోంది.కొన్ని భూములను సొంతం చేసుకోవాలన్న వైసిపి నాయకులు ఆలోచనలకు తనుగొనంగానే మంత్రిపై ఒత్తిడి తెచ్చి తహశీల్దారు రామయ్యను బదిలీ చేయించినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. మంత్రి సిఫారసులతో జయప్రసాదరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించినజయప్రసాదరావును ఆర్ఐ ప్రవీణ్, విఆర్ఓ సింహాద్రి, బలరాం రెడ్డి కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

లేఅవుట్లను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రభుత్వానికి నష్టం కలిగించేలా లేఅవుట్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని వుడా అధికారులు తెలిపారు. శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ రహదారికి పడమర వైపున 108, 109 సర్వే నంబర్లలో అక్రమంగా లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా ఒంగోలు ఉడా జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ అంకయ్య లేఅవుట్లను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో మాట్లాడగా కొంతమంది కావాలని ఫిర్యాదులు చేస్తున్నారని ఆ స్థలానికి సంబంధించిన వివరాలను మాజీ సర్పంచి, ప్రముఖ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు ఉడా అధికారులకు వివరించారు. గత కొంత కాలంగా సర్వే నంబర్ 108, 109లో సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ లేఅవుట్ల ఏర్పాటు చేసేందుకు ఎవరూ అనుమతులు ఇచ్చారనే విషయాన్ని అధికారులు తెలుసుకున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఫీజులు చెల్లించిన తర్వాత లేఅవుట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూముల విషయంలో కొన్ని సంవత్సరాలుగా వివాదాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో ఇటీవల ఒంగోలుకు చెందిన ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారికి భూములు విక్రయించినట్లు తెలిసింది. ఆ స్థలానికి సంబంధించిన వ్యక్తులు కూడా అక్కడికి వచ్చి అక్కడ జరుగుతున్న సమస్య గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్, ఇఒఆర్‌డి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

మార్చ్ నిర్వహిస్తున్న చిన్నారులు

ఆటలపై శ్రద్ధ చూపాలి

ఎంఇఒ-2 ఆవుల శ్రీనివాసరావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 ఆవుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పట్నించే ఆటలపై శ్రద్ధ చూపాలన్నారు. చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ స్టూడెంట్స్ ఎల్‌కేజీ యుకేజీ. మరియు నర్సరీ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. తొలుత జాతీయ జెండా, క్రీడ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. లక్ష్మణ్ ప్రీప్రైమరీ విభాగంగా ఉపాధ్యాయులు శంషాద్, ప్రైమరీ ఇన్‌ఛార్జి అమరవేణి, డీన్ శ్రీనివాసులు ఎఐ మధు. పీడీ ప్రసాద్, పిఇటి వేణు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిఐకి సన్మానం

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించి ఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మార్కాపురం డివిజన్ ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎలిశెల కోటేశ్వరరావు యర్రగొండపాలెం సిఐ రాములు నాయక్‌ను కోరారు. సిఐ రాములు నాయక్‌ను కోటేశ్వరరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, బొకేతో సన్మానించారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు: మార్కాపురం

ఓ.ఎస్. 33/2022

యక్కలి కాశినాథం .... వాది

వర్సెస్

చక్క సుబ్రమణ్యం (చనిపోయినందున) వారసులు

1) చక్క చంద్రిక, భర్త: సుబ్రమణ్యం
2) చక్క అనూష, తండ్రి: సుబ్రమణ్యం
3) చక్క అక్షిత, తండ్రి: సుబ్రమణ్యం
4) చక్క ఆకాష్, తండ్రి: సుబ్రమణ్యం

హిందూ, వ్యాపారం, గణేష్‌నగర్, మార్కాపురం టౌన్ .... ప్రతివాదులు

పై నెంబరు దావాలో 2 మరియు 3 ప్రతివాదులు హాజరు నిమిత్తం పై కోర్టు వారు మీకు నోటీసులు పంపించినను జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసులు నిమిత్తం వాయిదా 21-02-2024వ తేదీన ఉన్నది కావున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీ హాజరు కొరకు పేపర్ పబ్లికేషన్ వేయటం జరిగింది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ ప్లీడరు గారి ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూల ముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా : 21-02-2024

పైడిమర్రి రామచంద్ర
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9392025215.

మహారాజ శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.పి.నెం :09/2023

ఒగ్గు హేమరాజు .... పిటిషనర్

వర్సెస్

భూమా బద్రీనాథ్ మరియు ఇతరులు ..రెస్పాండెంట్స్

1వ రెస్పాండెంట్ అయిన భూమా బద్రీనాథ్ తండ్రి రాంబాబు,
2వ రెస్పాండెంట్ అయిన చుండూరు దివ్య భర్త వెంకట కృష్ణ గుప్త,
3వ రెస్పాండెంట్ అయిన చుండూరు వెంకటకృష్ణ గుప్తా తండ్రి ఉపేంద్ర రావు,
4వ రెస్పాండెంట్ అయినా భూమా అనూష భర్త రాజశేఖర్,
5వ రెస్పాండెంట్ అయినా కూరపాటి రాజశేఖర్ తండ్రి శివప్రసాద్, వీరందరూ

నివాసం డోర్ నెం:13-29, మాయబజార్, రెవెన్యూ వార్డు 4, పొదిలి గ్రామము, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ -523240.

పై దావాలో మీరు రెస్పాండెంట్స్ అయి ఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేదీ : 23-02-2024న ఉదయం 10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని మీ తరపు లాయర్ గారి ద్వారా వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలయును. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయ డమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా : 23-02-2024
ప్రదేశం : పొదిలి
తేదీ : 07-02-2024

ఇట్లు
బొమ్మరాజు సురేష్ కుమార్
అడ్వకేట్
పొదిలి గ్రామం మండలం
ప్రకాశం జిల్లా
ఫోన్ : 9866280305

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన కుమ్మిత వెంకటరెడ్డి S/o చింపిరెడ్డి గారు ఒంగోలు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని నీలం రాజు వెంకటసుబ్బ శాంతారావు S/o రాఘవరావు ఒంగోలు వారి నుంచి కొనుగోలు చేయదలచారు. ఈ స్థలం శాంతారావు గారి స్వార్జితంగా చెప్పి అమ్మ చూపారు. ఈ ఆస్తి మా క్లయింట్ కొనుగోలు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరం ఉన్న, మాకు గాని మా క్లయింట్ కు గాని ఈ ప్రకటన తేది నుండి వారం రోజుల లోపల తెలియజేయవలసినది. లేనియెడల నిర్భ్యంతర మైనదిగా భావించి కొనుగోలు చేయబడును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ డివిజన్, ఒంగోలు మున్సిపాలిటీలో చేరిన ఒంగోలు గ్రామ సర్వే నెంబరు 283లో ఎ9.05 సెంట్లులో ఎ1.42 సెంట్లు సర్వే నెంబర్ 283లో ఎ 3.48సెంట్లలో ఎ 0.28 1/8 సెంట్లు ఏకపదేశంలో భూమి ఎ1.70 1/8 లోగల ఒంగోలు రూరల్ పంచాయతీలో అప్రూవలు కాబడిన ప్లాన్ దాఖలా ప్లాట్ నెంబర్ D2 లోని ఖాళీ స్థలము నకు హద్దులు

తూర్పు :15 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఈ దిశ 21 1/2అడుగులు
పడమర : బట్రాజు రమాదేవి గారి ఖాళీ స్థలం ప్లాట్ నెంబర్ D2లో ఈ దిశ 21 1/2అడుగుల,
ఉత్తరం : ప్లాట్ నెంబర్ D2 లో వారణాసి రుక్మిణమ్మ గారి ఖాళీ స్థలం ఈ దిశ 54 అడుగులు
దక్షిణం : సి4 ప్లాట్ స్థలం, ఈ దిశ 54 అడుగులు
ఈ హద్దులలోని1161 చదరపు అడుగులు లేక129 చదరపు గజాలు లేక 16 గదులు ఇంటి ఖాళీస్థలం

ఇట్లు
ఐ.మల్లికార్జునరెడ్డి
ఐ.ఇన్నీర
అడ్వకేట్స్ ఒంగోలు
సెల్ : 9849147552

నివాళులర్పిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వెంకట సుబ్బయ్యకు బూచేపల్లి నివాళి

ప్రజాశక్తి- కురిచేడు

మండల పరిధిలోని వెంగాయపాలెం గ్రామానికి చెందిన వైసిపి మండల నాయకుడు ఊట్ల వెంకటేశ్వర్లు తండ్రి ఊట్ల వెంకట సుబ్బయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించి వారిలో వైసిపి మండల నాయకులు మేరు పిచ్చిరెడ్డి, నుసుం ప్రతాప్ రెడ్డి, ఆలా గోవిందు, గోగులమూడి లింగారెడ్డి, కురిచేడు మాజీ సర్పంచి పోతిరెడ్డి నాగి రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

ఉపాధి హామీ పనులు ప్రతి గ్రామంలో చేపట్టాలని, లేకుంటే క్షేత్రస్థాయి సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఉపాధి హామీ పథకం ఒంగోలు క్లస్టర్ సహాయ పథక సంచాలకులు వెంకటస్వామి హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో టంగుటూరు, కొండపి, జరుగుమల్లి మండలాల ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ గతంలో గ్రామ సభల ద్వారా గ్రామపంచాయతీలలో నిర్దేశించిన పనులను వెంటనే ప్రారంభించాలని చెప్పారు. గ్రామాలలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు టంగుటూరులో 1000, జరుగుమల్లిలో 1000, కొండపి మండలంలో 1500 మంది కూలీలతో పనులను ప్రారంభించాలన్నారు. త్వరలోనే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగానే ఆయా పనులను మంజూరు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు, కొండపి, జరుగుమల్లి మండలాల ఏపీఓలు సుభాషిణి, మహాలక్ష్మి, నాగరాజు, ఈసీలు, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చిన్నారులకు ఫిజియోథెరపి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపి చేయించాలని ఎంఇఒ -2 ఇంది ప్రసాద్ తెలిపారు. పుల్లలచెరువులోని మండల విద్య వనరుల కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపి నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అంకారావు చిన్నారులకు పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు అందించారు. క్రమం తప్పకుండా వారికి పరీక్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలంలోని రాజుపాలెం గ్రామంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో 50 కుటుంబాల బుధవారం టిడిపిలో చేరారు. ఎరిక్షన్‌బాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మండల అధ్యక్షులు మోటాకట్ల శ్రీనివాసరెడ్డి, కటికి ఏడుకొండలు, అల్లూరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హద్దు రాళ్లు తొలగింపు

పెద్దదోర్నాల : మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశాల మేరకు పెద్దదోర్నాలలోని తీగలేరు కాలువకు ఇరువైపులా గల ప్రభుత్వ భూమిలో పేదలు పాతుకున్న హద్దు రాళ్లను తహశీల్దారు వేణుగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగేశ్వరరావు, సర్వేయర్ లత, విఆర్ఒ ఏడుకొండలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

గిద్దలూరు టిక్కెట్ స్థానికులకే కేటాయించాలి

వైసిపి నాయకుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి- గిద్దలూరు

గిద్దలూరు నియోజక వర్గ వైసిపి ఎమ్మెల్యే టిక్కెట్ స్థానికులతో ఇవ్వాలని వైసిపి నాయకులు కోరారు. వైసిపి నాయకుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు, సర్పంచ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడతల ప్రవీణ్‌కుమార్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని స్థానికులకు కేటాయించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్యకర్తల మనోభావాలను దృష్టిలో సిఎం జగన్ అందరితో చర్చించిన తర్వాత అభ్యర్థిని ప్రకటిస్తే ఆనందంగా ఉండేదన్నారు. ఏది ఏమైనా సిఎం జగన్ నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. వైసిపి అభ్యర్థి విజయానికి కషి చేస్తామని తెలిపారు. వైసిపి కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా తన దష్టికి తీసుకువస్తే అండగా ఉంటానని తెలిపారు. అన్నారు. తాను పరిష్కరించలేని సమస్యలు ఉంటే సిఎం జగన్ గారి దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గూటికె రాజేశ్వర రెడ్డి, మానం వెంకట రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిడతల ప్రవీణ్‌కుమార్ రెడ్డి

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని కొలుకుల గ్రామానికి చెందిన గజ్జలకొండ మణికంఠకు బోన్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. ఆపరేషన్ కోసం రూ. 10 లక్షల ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఈ విషయం గురించి తెలుసుకున్న యర్రగొండపాలెంలోని చైతన్య హైస్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి తమ వంతు సాయంగా రూ. 27,000 బాధితుడు మణికంఠ బుధవారం అందజేశారు. అదే పాఠశాలలో 3వ తరగతి చదువుచున్న అబీస్ అనే విద్యార్థి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి అని తన కుటుంబ సభ్యుల ప్రేరణతో రూ.3,000 అందజేశాడు. చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు మరో రూ. 5,000 అందజేశారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన ఎస్ సేవా ఫౌండేషన్ సభ్యులు యర్రగొండపాలెం ఇంటర్మీడియట్ 1977-79 పూర్వ విద్యార్థి ఎం.ఏ బేగ్, అతని స్నేహితులు కలిసి రూ. 7,500 ఫోన్ పే ద్వారా పంపారు. సాయం చేసే దాతలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు 9959600693 సెల్ నంబరును సంప్రదించాలని మణికఠ, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : సత్య

ప్రజాశక్తి-పొన్నలూరు

రాష్ట్రం బాగుపడాలంటే సిఎంగా నారా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి దామచర్ల సత్య అన్నారు. మండలపరిధిలోని ముత్రాసుపాలెం, ముప్పాళ్ళ, కొత్తసింగరబొట్లపాలెం, యాంపాడు, రావులకొల్లు, ఉప్పలదిన్నె, వెంకుపాలెం గ్రామాల్లో సత్య బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో ప్రభుత్వం పోవాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబును సిఎం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొండపి నియోజక వర్గంలో డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని ఎమ్మెల్యే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు అడపా స్వాములు, టిడిపి మండల కన్వీనర్ సాంబశివరావు, నాయకులు మండవ ప్రసాద్, కె.శ్రీనివాసరావు, కె.కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణరెడ్డి, దాసరి కృష్ణారావు, మండల ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామచర్ల సత్య

టిడిపితోనే బీసీల అభివృద్ధి

నూకసాని బాలాజీ

ప్రజాశక్తి- దర్శి

టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ తెలిపారు. తాళ్లూరులో జయహో బీసీ సభ టిడిపి మండల అధ్యక్షుడు ఓబులరెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ టిడిపి హయాంలోనే బీసీలు అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్, మాగం రమేష్, శాగం కొండారెడ్డి, బొడ్డు హనుమారెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, రామకోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వేణుబాబు, బీసీ నాయకులు పిన్నిక రమేష్, ఆదినారాయణ, మాగంటి శ్రీను, బడే, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ఏకలవ్య పాఠశాలలో ఫేర్‌వెల్ వేడులు మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులం జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాలకు రాష్ట్ర స్థాయిలోనే మంచిపేరు ఉందన్నారు. ఇక్కడి విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ జోబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురుకులం డిప్యూటీ డైరెక్టర్ రాంమోహన్‌రెడ్డి, ఐటిడిఎ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మూగన్న, మంతన్న, పాఠశాల ఛైర్మన్ శ్రీనివాస నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..?

ప్రజాశక్తి-పొదిలి

మృతిచెందిన రవికుమార్

ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటన పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ట్రైలర్స్ కాలనీలో బుధవారం చోటు చేసుకుంది. ట్రైలర్స్ కాలనీకి చెందిన మాగులూరి రవికుమార్ (40) అనుమానాస్పదస్థితిలో మృతి చెందడం సంచలనం కలిగించింది. మృతుడి భార్య మాగులూరి సలోమి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ రంగారావు తెలిపిన వివరాల ప్రకారం... రవికుమార్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన ఓ మహిళతో ఆయన వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయమై కుటుంబ సభ్యులు తరచూ ఘర్షణ పడేవారు. ఈ విషయమై కుటుంబ సభ్యులు రవికుమార్‌ను మందలించారు. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీ సాయంత్రం ఆరుగంటల సమయంలో సదరు మహిళ భర్త భాస్కర్ సలోమి ఇంటికి వచ్చి తమ భార్యతో మాట్లాడితే రవికుమార్‌ను చంపుతానని సలోమి, వారి కుటుంబ సభ్యులను బెదిరించి వెళ్లాడు. రాత్రి ఎనిమిది గంటల సమయములో ఇంటికి ఇచ్చి రవికుమార్‌కు జరిగిన విషయం గురించి భార్య సలోమి చెప్పింది. దీంతో రవికుమార్ లక్షరూపాయల నగదు, దుస్తులు తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రవికుమార్ ఆచూకీ కోసం గాలించగా భాస్కర్ ఇంట్లో ఉరేసుకొని చనిపోయి ఉన్నాడు. భాస్కర్, ఆయన భార్య, వారికుటుంబ సభ్యులు తన భర్త రవికుమార్‌ను హత్య చేసి ఉంటారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సలోమి పేర్కొంది. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్ధుడి మృతదేహం లభ్యం

చీరాల : మండల పరిధిలోని ఓడరేవు గ్రామ సమీపంలోని దత్తాత్రేయ రొయ్యల ఫ్యాక్టరీ ఎదుట సముద్ర తీరం వద్ద గుర్తుతెలియని ఓ వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. సుమారు (65) సంవత్సరాల వద్దుడి మతదేహం సముద్రం నుంచి తీరానికి కొట్టుకొచ్చింది. మృతుడు సుమారు రెండు రోజుల క్రితం మృతిచెంది ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. మతడి ఒంటి మీదు బ్లూ కలర్ షర్ట్ , బ్లాక్ కలర్ ప్యాంట్, బ్లాక్ కలర్ స్పోర్ట్స్ షర్ట్ ఉన్నాయి. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలం అన్నసముద్రం నిర్వహిస్తున్న మద్యం గొలుసు దుకాణంపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 48 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ సాంబశివయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

కనిగిరి : కనిగిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన వైసిపి కార్యాలయాన్ని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్‌పిటిసి కస్తూరి రెడ్డి, పిసిపల్లి జడ్‌పిటిసి ఓకే రెడ్డి ,మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, కనిగిరి ఎంపిపి దంతులూరి ప్రకాశం , పిసిపల్లి ఎంపిపి జమున్న , వైసిపి పిసిపల్లి మండల అధ్యక్షుడు బొర్రా రెడ్డి, వైసిపి వెలిగండ్ల మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, రాష్ట్ర మహిళ కార్యదర్శి తమ్మినేని సుజాత రెడ్డి, కనిగిరి నగర పంచాయతీ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాదిక్యరావు, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ద్రోణదుల చెంచులు, కమతం రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు మూలె గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జనకవరం పిఎసిఎస్ అధ్యక్షులుగా తలపనేని సుధాకరరావు

సొసైటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని జనకవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. సొసైటీ అధ్యక్షులుగా తలపనేని సుధాకరరావు, సభ్యులుగా కట్టా నాగేశ్వరరావు, బొల్లా పోలయ్య బాధ్యతలు తీసుకున్నారు. వీరికి సొసైటీ సీఈఓ నాగబోయిన లక్ష్మీదేవి బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ స్వయం హనుమంతరావు, వైసిపి గ్రామ అధ్యక్షులు బాచిన ఆంజనేయులు, నాయకులు గుడిపూడి రామారావు, సొసైటీ మాజీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, నాగబోయిన తిరుపతయ్య, ముప్పలనేని శ్రీనివాసరావు, తలపనేని శ్రీనివాసరావు, బాచిన చందద్రావు, కో ఆప్షన్ సభ్యులు ఖాశింఖాన్, పెంట్యాల రాంబాబు, రాయిని శ్రీనివాసరావు, వైఎస్సార్ యూత్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, బాచిన వినయ్ పాల్గొన్నారు.



ఆసరా చెక్కు అందజేస్తున్న అశోక్‌బాబు

'ఆసరా' చెక్కు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

స్థానిక మార్కెట్ యార్డులో ఆసరా 4వ విడత రుణమాఫీని వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు అందజేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ ప్రవేశపెట్టారని అన్నారు. దీని ద్వారా నియోజకవర్గంలో రూ.7.89కోట్లు లబ్ధిదారులకు మంజూరైనట్లు తెలిపారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని మరో మారు సిఎంగా గెలిపించుకునేందుకు ప్రతి మహిళ ముందుకు రావాలని కోరారు. అనంతరం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

సమావేశంలో ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి -రేపల్లె

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టిడిపి, జనసేన శ్రేణులు పనిచెయ్యాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌ఎ అనగాని సత్య ప్రసాద్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. రానున్న ఎన్నికలే ప్రధాన అజెండాగా బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ప్రతి ఇంటికి అందేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గెలుపే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి శ్రమించాలని అన్నారు. చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకాలు మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో దోహద పడతాయని అన్నారు.

ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలి

స్పందనలో కలెక్టర్ పి రంజిత్‌బాషా

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం కలెక్టర్ పి రంజిత్ భాష, జాయింట్ కలెక్టర్ చామకూర శ్రీధర్, ఆర్‌డిఓ గంధం రవీందర్ బుధవారం నిర్వహించారు. డ్రైనేజీలు, రోడ్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర సమస్యలకు సంబంధించిన అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు అందించారు. మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన రైతులు ఈనాం భూములకు పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. జగనన్న పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందో జిల్లా రిజిస్ట్రార్‌ను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని ఆదేశించారు. చెరువు కట్టపై ఉన్న ఆక్రమణలకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు ఉన్నా అధికారులు స్పందించడం లేదని అన్నారు. వాటిని వెంటనే తొలగించాలని గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జాతీయ రోడ్డు విస్తరణలో భాగంగా ఉప్పుటూరులో స్మశాన వాటిక పూర్తిగా పోయిందని, తమకు వేరే చోట స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీధర్, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, స్థానిక తహసీల్దార్ సి హెచ్ సుబ్బయ్య, సంధ్యశ్రీ, ఏడిఏ మోహనరావు, హౌసింగ్ మురళి, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, పిఆర్ డిఈ విభీషణ్, ప్రత్యేకాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

16న రైతు, కార్మిక సంఘాల నిరసన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

కందిమళ్ల రామకోటేశ్వరరావు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న జరిగే రైతు, కార్మిక సంఘాల నిరసన దీక్షను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు కోరారు. నిరస ఉద్యమానికి రైతు, కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఇచ్చిన పిలుపు మేరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో రైతు ఉద్యమం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచిందని అన్నారు. రైతు, కార్మికులకు ప్రధాని క్షమాపణ చెప్పటమే కాకుండా రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కు తీసుకుంటున్నట్లు పార్లమెంటు సాక్షిగా ప్రకటించారని అన్నారు. కానీ ఆచరణలో అవన్నీ మరో రూపంలో అమలుకు పూనుకున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం హామీలు అమలు చేయాలని దేశంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 16న జరిగే నిరసన ర్యాలీల్లో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బాచిన కోటేశ్వరరావు, అన్నెం ఆదెయ్య, బండి సాంబయ్య, చిలుకూరి శ్రీనివాసరావు, జరుగుల హరిబాబు, మానం సుబ్బారావు, బొగ్గరపు శంకర్రావు, మాదల అంజయ్య, కొల్లూరి హనుమంతరావు, దర్శి సుబ్బారావు పాల్గొన్నారు.

దేవాంగులకే చీరాల శాసనసభ సీటివ్వాలి

ఎపి దేవాంగ సంక్షేమ సంఘం డిమాండ్

ప్రజాశక్తి - వేటపాలెం

చీరాల శాసన సభ సీటు దేవాంగులకే కేటాయించాలని ఎపి దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. మండలంలోని దేశాయిపేట గ్రామంలో దేవాంగ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ మాట్లాడుతూ చీరాల అసెంబ్లీ సీటును దేవాంగులకు కేటాయించాలని ప్రధాన రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. చీరాల నుండి 1981, 85లో దేవాంగ కులానికి చెందిన డాక్టర్ చంద్రమౌళి అఖండ మెజారిటీతో గెలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చీరాల్లో ఉన్న 2 లక్షల ఓట్లలో లక్ష పదివేల మంది బిసిలు ఉన్నట్లు తెలిపారు. వీరిలో చేనేత వృత్తికి చెందిన దేవాంగులు 35వేల మంది ఉన్నట్లు తెలిపారు. చేనేతలు, దేవాంగులు అధికంగా ఉన్న ప్రాంతం కాబట్టే రాబోయే శాసనసభ ఎన్నికల్లో దేవాంగ కులానికి చెందిన వారికే టిక్కెట్ ఇస్తే కచ్చితంగా గెలిపిస్తామని తెలిపారు. రాజమండ్రి రూరల్, పుట్టపర్తి, చీరాల అసెంబ్లీ సీట్లు, హిందూపురం ఎంపీ సీటు దేవాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ దేవాంగులకు అభ్యర్థిత్వం కల్పిస్తాదో ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా వారికి మద్దతుగా తాము కొనసాగిస్తామని అన్నారు. దేవాంగ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్మా రాహుల్జి, యారాశు అరుణ్ బాబు, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంఘం అధ్యక్షులు ఒలుకుల మోహనరావు, కార్యదర్శి చల్లా విజయ్, రాష్ట్ర మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం చలపరిమి గ్రామానికి చెందిన సుమారు 10వైసీపీ కుటుంబాలు టిడిపిలో బుధవారం చేరారు. మాజీ మంత్రి, టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ పాలనలో ఎలాంటి అభివద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలు బాగుపడతాయనే నమ్మకంతో టిడిపిలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. వేమూరు నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో టిడిపి విజయ డంకా మోగించాలని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి కార్యకర్త కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చిరపరిమి గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ చిరంజీవి, చొప్పర రేవంత్, చెప్పర ఇశ్రాయేలు, పెదపూడి కళ్యాణ్ పల్గొన్నారు.

టిడిపిలో చేరిన చినపరిమి గ్రామస్తులు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న శివకుమార్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జాతీయ రోడ్డు బద్రత వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. బైకులపై వెళ్లేటప్పుడు హెల్మెట్, కార్లలో వెళ్లే వాళ్లు సీట్ బెల్ట్ ధరించాలని సిహపురి ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ కె శివకుమార్, ఆనందసింగ్ సూచించారు. రోడ్డు సామర్థ్యం, వాహన సామర్థ్యానికి మించిన వేగం వెళ్లకూడదని సూచించారు. వేగం నియంత్రణలో చూసుకోవాలని, వేగంగా వెళ్లే ముందు ఇంటి వద్ద ఎదురు చూసే తల్లిదండ్రులు, భార్య, బిడ్డలను గుర్తు చేసుకోవాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై చిన్నతనం నుండే అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చక్రవర్తి, నరసింహారావు, పైడిరాజు, గిరిబాబు, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముత్తాయపాలెంలో టిడిపి నాయకులు నరేంద్ర వర్మ

ఓటు వేసి ఆదరించండి

ప్రజాశక్తి - బాపట్ల

ఒకసారి ఓటెయ్యండి. టిడిపిని ఆదరించండని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ మండలంలోని ముత్తాయపాలెంలో బుధవారం టిడిపి, జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి టిడిపి, మీ మాట – నా బాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తాయపాలెం సెంటర్లో టిడిపి పతాకాన్ని ఆవిష్కరించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న వనమ రామకృష్ణ

సెయింట్‌ఆన్స్ జట్టు ప్రతిభ

ప్రజాశక్తి - వేటపాలెం

గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటి విజ్ఞాన్ మహోత్సవ్ సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో కళాశాల వాలీబాల్ జట్టు విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణారావు తెలిపారు. విద్యార్థులను చదువులతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాలనుండి 8యూనివర్సిటీలు, 50కళాశాలల నుండి వాలీబాల్ జట్లు పాల్గొనగా ఫైనల్ పోటీలో విజ్ఞాన్ యూనివర్సిటి జట్టును ఓడించి తమ జట్టు విన్నర్స్‌గా నిలచినట్లు కళాశాల పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఫైనల్స్ పోటీలో రెండు సెట్స్‌లలో 8-15, 11-15 పాయింట్ల భారీస్థాయి తేడాతో విజయం సాధించినట్లు తెలిపారు. జట్టు విజయానికి కారణమైన క్రీడాకారులను అభినందించారు. జట్టులో ఆర్ రమణ, ఎం రేవంత్, మణి, వెంకట మణి కుమార్, కె వెంకటశివారెడ్డి, ఆర్ విష్ణుబాబు, ఎస్ తాతాజీ, జి సాయికృష్ణ, కె ఆంద్రూస్, జి వెంకట రమణ తేజారెడ్డి, కె సాయికుమార్, కె సన్ని, ఎం మణికంఠ పాల్గొనినట్లు తెలిపారు. గెలుపొందిన జట్టుకు రు.30వేల నగదు బహుమతి, క్రీడాకారులకు వ్యక్తిగతంగా మెడల్స్ బహుకరించారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని కోరారు. సందర్భంగా ప్రిన్సిపాల్ వేణుగోపాల్, మేనేజరు ఆర్‌వి రమణమూర్తి పాల్గొన్నారు.

అంతర్మథనంలో 'జంకె' వర్గం..!

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి వర్గం అంతర్మథనంలో పడింది. వచ్చే ఎన్నికల్లో వైసిపి తరపున మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జంకె పోటీలో ఉంటారనుకున్న ఆయన వర్గానికి వైసిపిలో జరుగుతున్న చేర్పులు.. మార్పులు మింగుడుపడలేదు..!

మార్కాపురం నియోజకవర్గ వైసిపిలో అనూహ్య మార్పులు జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్కాపురం బరిలో వైసిపి తరపున ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు పోటీ చేయబోతున్నారు. ఆ పార్టీ అధిష్ఠానం మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా అన్నా వెంకటరాంబాబును నియమించింది. మార్కాపురం సిట్టింగ్ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డిని గిద్దలూరు నుంచి పోటీ చేయాలని ఆదేశించారు. ఈ మార్పులతో సిట్టింగ్ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి గిద్దలూరు నుంచి బరిలో నిలిచేందుకు ఉత్సాహం చూపడం లేదు. అధిష్ఠానం ఆదేశం కావడంతో అక్కడ నుంచే పోటీ చేయక తప్పదని కూడా చర్చించుకున్నట్లు తెలిసింది. మరోసారి సిఎం జగన్‌తో నాగార్జునరెడ్డి చర్చించిన తరువాతనే గిద్దలూరు వెళతారని ప్రచారం జరుగుతోంది. అన్నా వెంకటరాంబాబు అనుచరులు మాత్రం మార్కాపురంలో పోటీకి ఇప్పటి నుంచే కీలకమైన వ్యక్తులతో మంతనాలు ప్రారంభించారు.

జంకె వెంకటరెడ్డి వర్గీయులు నమ్మకంతో జగన్ వెంట నడిచినందుకు ఈ విధంగా అన్యాయం చేస్తారా అంటూ చర్చించుకుంటున్నారు. వైసిపి ప్రతిపక్షంలో ఉండగా జగన్ తరపు ఎమ్మెల్యేలు అమ్ముడుపోతున్నా... జంకె వెంకటరెడ్డికి అప్పటి టిడిపి ప్రభుత్వం మంచి ఆఫర్ ఇచ్చినా ఆయన తిరస్కరించారు. తన ప్రయాణం జగన్‌మోహన్‌రెడ్డితో సాగుతుందని అప్పట్లో ప్రకటించారు. గత ఎన్నికల్లోనూ కుందురు నాగార్జునరెడ్డికి టిక్కెట్ ఇచ్చిన సమయంలో జంకె వెంకటరెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని చెప్పిన జగన్ అధికారంలో ఉండగా అవకాశం ఉన్నా... జంకెకు ఎమ్మెల్సీగా ఇవ్వలేదు. త్వరలో జరిగే ఎన్నికల్లో టిక్కెట్ వస్తుందిలే అని జంకె ధీమాగా ఉన్నారు. ఓ దశలో జంకె వెంకటరెడ్డి వైసిపి అభ్యర్థి అని సంకేతాలు వచ్చాయి. అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారింది. జంకె వెంకటరెడ్డి నిజాయితీ, నమ్మకాన్ని వైసిపి అధిష్ఠానం పట్టించుకోకపోవడంపై ఆయన వర్గం గుర్రుగా ఉంది. జంకె వర్గం మాత్రం వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని, పార్టీ ఏదనేది ఇప్పట్లో చెప్పలేమని ఆయన వర్గీయుల్లో కొందరు అంటున్నారు. జంకె వెంకటరెడ్డి మాత్రం ఇంకా టికెట్ కోసం వైసిపి అధిష్ఠానం పెద్దలతో చర్చలు సాగిస్తున్నట్లు తెలిసింది.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి- కొత్తపట్నం

మౌలిక వసతుల ప్రారంభోత్సవంలో కలెక్టర్ దినేష్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. కొత్తపట్నంలోని సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహంలో జివిఆర్ సంస్థ సహకారంతో రూ.11.04 లక్షలతో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనబడి, నాడు-నేడు కార్యక్రమం ద్వారా స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతలు, కార్పొరేట్ సంస్థలు ముందుకొచ్చి పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. పేద పిల్లలు చదువుతున్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహంలో మౌలిక సదుపాయాల కోసం రూ.11.04 లక్షలు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. అందుకు తోడ్పాటునందించిన జివిర్ సంస్థ, సంస్థ తరుపున హాజరైన మేనేజర్ బంగారయ్య, వెంకటేశ్వర్లు ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జివిఆర్ సంస్థ మేనేజర్ బంగారయ్య మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలోని పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు సహకరించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కోరినట్లు తెలిపారు. తాను జివిఆర్ సంస్థ దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన జివిఆర్ సంస్థ ప్రతినిధులు రూ .11.04 లక్షలతో వసతి గృహంలో విద్యార్థినులకు అవసరమైన మంచాలు, తాగునీటి వసతి, ఫైప్ లైన్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, తహశీల్దారు సురేష్, ఎంపిడిఒ ఫణి కుమార్ నాయక్, వసతి గృహం వార్డెన్ అరుణ కుమారి, బాలుర వసతి గృహం వార్డెన్ మురళి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ

సమస్యల పరిష్కారమే ధ్యేయం

జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దర్శి

ప్రజా సమస్యలు పరిష్కారమే తమ ధ్యేయమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే వైసిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి పట్టణంలోని 10వ వార్డు లంకోజనపల్లి రోడ్డులో ఇంటింటి ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే అనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నాడు- నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చి దిద్దు తున్నట్లు తెలిపారు. సాయంత్రం తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెం గ్రామంలో ఇంటింటికీ మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరక్టర్ ఎస్.ఎం బాషా, కుమ్మిత అంజిరెడ్డి, నాగంబొట్లపాలెం సర్పంచి సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, అనిల్, రాజశేఖర్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి- కొత్తపట్నం

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని అల్లూరు గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ దినేష్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ఆవశ్యకత గురించి వారికి వివరించారు. అల్లూరు గ్రామంలోని జగనన్న లేఅవుట్‌లో 318 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో ఇప్పటి వరకు 186 మందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తహశీల్దారు సురేష్, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం తహశీల్దారు సురేష్, ఎంపిడిఒ ఫణి కుమార్ నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రిన్సిపాల్ రంగనాయకులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ బోర్డు ఆఐఒ సైమన్ విక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కొంజేటి వెంకట సురేష్ బాబు, మాదాసు రాంబాబు, మున్నంగి వెంకట్రావు, కొలకలూరి విజయకుమార్ , అమరా సుబ్బారావు, పెంట్యాల వెంకటేశ్వర్లు, వజ్రంబాబు, ఇంటర్ బోర్డు ఎఒ వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు సత్యనారాయణ ,నజీర్ సిబ్బంది పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

కంభం సిఐగా రామకోటయ్య

కంభం రూరల్ : కంభం సిఐగా రామకోటయ్య బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేస్తున్న రాజేష్ కుమార్ పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. దర్శి సిఐగా విధులు నిర్వహిస్తున్న రామకోటయ్య బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు కషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా వంతుగా సహకరించాలని కోరారు.

పిసిపల్లి తహశీల్దారుగా పద్మావతి

పిసిపల్లి : పిసిపల్లి తహశీల్దార్‌గా ఎ.పద్మావతి బుధవారం విధుల్లో చేరారు. ఈమె నెల్లూరు జిల్లా కోట మండలం తహశీల్దారు విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడి వచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మండలంలో భూ అక్రమాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

దొనకొండ తహశీల్దారుగా సుజాత

తహశీల్దారు : దొనకొండ తహశీల్దారుగా కె.సుజాత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె మార్టూరు తహశీల్దారుగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దారు విలేకర్లతో మాట్లాడారు. రెవెన్యూ సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తహశీల్దారు సుజాతను కలిసి పూలబోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తహశీల్దారు బాధ్యతల స్వీకరణ

దర్శి : దర్శి తహశీల్దార్‌గా గంగవరపు సుజాత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహశీల్దారు విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు మంగళగిరికి బదిలీ అయ్యారు. చిలకలూరిపేట తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న సుజాత బదిలీ ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా తహశీల్దారును డీటీ రవిశంకర్, దేవప్రసాద్, మండల సర్వేయర్ కోటంరాజు, ఆర్ఐ ప్రసన్న, విఆర్ఒలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

9న జాషువా విగ్రహావిష్కరణ

చీమకుర్తి : ఒంగోలు ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన కవికోకిల గుర్రం జాషువా విగ్రహాన్ని ఈనెల 9న ఆవిష్కరిస్తున్నట్లు గుర్రం సాహిత్య సాంస్కృతిక సేవా సమితి నాయకులు తెలిపారు. మండలంలోని పులికొండలో గుర్రం జాషువా విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహావిష్కరణలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కారాజు, జంద్రాజుపల్లి బాలరాజు, పాటిబండ్ల కిషోర్,బక్క మరియదాసు, మున్నంగి సుధాకర్,చిన ఏసు, సంతోష్, సాల్మన్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల-3 సచివాలయాన్ని ఎంపిడిఒ నాసర్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలందరికి ఇళ్ల లబ్దిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఆయుష్మాన్ భవ, ఆరోగ్యశ్రీ కార్డుల రిజిస్ట్రేషన్, క్యాస్ట్ సర్వే ప్రక్రియను పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కపాచారి, వసుంధర, వెల్ఫేర్ అసిస్టెంట్ రమణారెడ్డి, విఆర్ఒ సునీత పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

కనిగిరి : పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి-6 సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియదర్శనంద, వైద్య అధికారులు రోహిణి రెడ్డి, నాగరాజు,వార్డు కౌన్సిలర్ దాసరి పద్మ, మురళీకష్ణ వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'సచివాలయం ప్రారంభం'పై ప్రొటోకాల్ వివాదం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు గ్రామంలో నిర్మించిన సచివాలయం ప్రారంభం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. అన్ని హంగులు పూర్తి చేసుకొని ప్రారంభం కోసం గత ఆరు నెలలుగా ఎదురుచూస్తున్న సచివాలయాన్ని ఈనెల 11న ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ తప్పకుండా పాటించాలని, లేకుంటే ప్రారంభాన్ని నిలిపివేయాలని టిడిపి తేల్చి చెప్పడంతో వివాదం మొదలైంది. ఇప్పుడు సచివాలయ ప్రారంభం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. మండలంలో చందలూరు గ్రామం టిడిపికి బలమైన గ్రామం. మండలంలోని 21పంచాయతీకు గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చందలూరు ఒక్క గ్రామంలో మాత్రమే టిడిపి గెలిచింది. ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా చందలూరు ఎంపీటీసీ మాత్రమే టిడిపి గెలుచుకుంది. ఈ స్థానాలను గెలుచుకునేందుకు అధికార వైసిపి విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. అంతకాకుండా గ్రామంలో విఓఎ విషయంలో ఇంకా అనేక విషయాలలోనూ టిడిపి, వైసిపి మధ్య వైరుద్యాలు పెరిగాయి. చివరకు పోలీసు కేసులు కూడా పెట్టుకున్న పరిస్థితి ఉంది. గ్రామంలో రెండు పార్టీలు ఢీ అంటే ఢీ అనే పరిస్థితిలో ఉన్నాయి. అధికారులు కూడా అధికార వైసిపివైపే ఎక్కువగా మొగ్గు చూపడంతో ప్రతిపక్ష టిడిపి నాయకులు ఏమైనా అధికార వైసిపిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలనే పట్టుదలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆరు నెలల క్రితమే నిర్మాణం పూర్తయ్యి ప్రారంభించాల్సిన సచివాలయం గ్రామంలో ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ పనులు, వాటర్ పనులు పూర్తికాలేదనే నెపంతో ఇప్పటివరకు ప్రారంభాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. ఇప్పుడు వైసిపికి చెందిన కొత్త ఇన్చార్జి రావటం, ఎన్నికలు మరో రెండు నెలల్లో జరగాల్సి ఉండగా ప్రభుత్వం కార్యాలయాలకు నిర్మాణాలు పూర్తయినా, కాకపోయినా ప్రారంభం పెట్టాలని నిర్ణయించింది. దీంతో ఈనెల 11న సచివాలయాన్ని ప్రారంభించాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ కొత్త ఇన్చార్జి పానెం చిన హనినిరెడ్డి చేత ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. అయితే సర్పంచ్, ఎంపీటీసీ, ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ టిడిపికి చెందిన వారు కావడంతో ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించాలని, ప్రోటోకాల్ పాటించకపోతే ప్రారంభోత్సవం ఆపుకోమని టిడిపి నాయకులు ఖరాఖండిగా చెబుతున్నారు. ప్రోటోకాల్ పాటించకపోతే ప్రివిలేజ్ కమిటీలో విషయాన్ని ప్రస్తావిస్తామని, ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ కూడా అన్నట్లు తెలిసింది. ప్రోటాకాల్ విషయాన్ని ప్రివిలేజ్ కమిటీలో ప్రస్తావిస్తే అందుకు బాధ్యులైన అధికారులకు కఠిన చర్యలు తప్పవని భావిస్తున్నారు. దీంతో కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్లు అధికారుల పరిస్థితి ఏర్పడింది. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి నియోజకవర్గంలో వైసీపీకి ఎంఎల్ఎ లేకపోయినప్పటికీ అన్ని కార్యక్రమాలు అధికార పార్టీ చేసుకుంటూ పోయింది. గెలిచిన ఎమ్మెల్యేని పరిగణలోకి తీసుకోకుండా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇప్పుడు చందలూరులో అదే విధంగా ప్రోటోకాల్ పాటించకుండా ప్రారంభం చేస్తే చూస్తూ ఊరుకోమని టిడిపి నాయకులు చెబుతున్నారు. సచివాలయం ప్రారంభం చుట్టూ ప్రొటోకాల్ రాజకీయ వివాదాలు చుట్టుముట్టడంతో 11న ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది.

ప్రారంభానికి ముస్తాబైన చందలూరు సచివాలయం

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి - చుండూరు

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మాధ్యమంలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి బాలురు, బాలికలు దరఖాస్తు చేసుకోవాలని చుండూరు గురుకుల విద్యాలయం పాఠశాల ప్రిన్సిపాల్ మునగోటి లక్ష్మీనారాయణ విలేకరులకు బుధవారం తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల ఫిబ్రవరి 23వరకు https://apbragcet.apcfss.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ఇతర సమాచారానికి వెబ్‌సైట్ ద్వారాగాని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయం ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో స్టడీ అవర్లతో కూడిన ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య, జగగన్న విద్యా కానుకగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బూట్లు, యూనిఫాం, బెల్ట్ ఉచితంగా అందజేస్తారని తెలిపారు. నిబంధనల ప్రకారం అమ్మఒడి వర్తిస్తోందని అన్నారు. నాడు, నేడు ద్వారా ముస్తాబైన సుందరమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, ల్యాబరేటరీ, కంప్యూటర్ విద్య, విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన వసతి గృహం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశుభ్రమైన పోషకాహార పదార్థాలతో కూడిన భోజనం అందిస్తారని తెలిపారు. నిపుణులైన సిబ్బంది యోగా, వ్యాయామ విద్య, క్రీడలు, ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈఏడాది మార్చి 10న ఉదయం 10 నుండి 12గంటల వరకు 10వ తరగతి ప్రవేశానికి పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 2 నుండి 4.30వరకు జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని అన్నారు. 5వ తరగతి వివరాలకు 9703096428, ఇంటర్మీడియట్ వివరాలకు 8333837377, సెల్ ఫోన్ నెంబర్లతో పాటు ఇతర వివరాలకు ప్రిన్సిపల్ సెల్ 9704550073 ద్వారా సంప్రదించాలని తెలిపారు. అర్హత పొంది గురుకులాల్లో చేరిన విద్యార్థులకు 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందిస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివ

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

చిన్నతనం నుండే ఆరోగ్య సూత్రాలు పాటించాలని మార్టూరు రోటరీ అధ్యక్షులు తాళ్లూరు సాంబశివ అన్నారు. మండలంలోని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో ఆరోగ్య సూత్రాలపై చైతన్య సదస్సు బుధవారం నిర్వహించినారు. సమావేశానికి హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి అధ్యక్షత వహించారు. పాఠశాలకు రూ.12.59లక్షలతో హ్యాండ్ వాష్, బాలురు, బాలికలు వేరువేరు టాయిలెట్స్, ఆర్ఓ ప్లాంట్ నిర్మించినట్లు తెలిపారు. వీటిని సద్వినియం చేసుకొని పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఉండాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రం చిన్నతనం నుంచి పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి అందరూ ఆరోగ్యంగా ఉండేట్టు చూడాలని అన్నారు. ఎఫర్డ్ సంస్థ ప్రతినిధి సాలిమట్ల జయరావు తన గజల్ పాటల ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య సూత్రాలు గురించి చక్కగా పాటలు రూపంలో విద్యార్థులను ఆకట్టుకునేటట్లు వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వపు అధ్యక్షులు జేష్ఠ సాంబశివరావు, దొడ్డా మహేందర్, మాదాల సాంబశివరావు పాల్గొన్నారు.

పర్చూరు తహశీల్దారుగా సుబ్బయ్య

ప్రజాశక్తి - పర్చూరు

సిహెచ్ సుబ్బయ్య

నూతన తహశీల్దారుగా సిహెచ్ సుబ్బయ్య బుధవారం భాద్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా ఇందుకూరులో విధులు నిర్వహిస్తూ బదలీపై వచ్చారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది ఆయనను అభినందించారు.

స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - సిఎస్ పురంరూరల్

జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీఓ జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. జగనన్న లేఔట్లకు సంబంధించి ఇప్పటివరకు ఎన్ని రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేశారని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏ విధంగా సాగుతున్నదనే దానిపై సమీక్షించారు. రిజిస్ట్రేషన్‌లను వేగవంతం చేసే విధానంపై తహసిల్దార్, వీఆర్వోలకు సూచనలు చేశారు. రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని ఆదేశించారు. సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ నాగుల్ మీరా, డిప్యూటీ తాహసిల్దార్ ఎం సలోమి, వీఆర్వోలు పాల్గొన్నారు.

పేతురు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సత్యప్రసాద్

పేతురుకు ఘన నివాళి

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని లంకెవానిదిబ్బ గ్రామంలో పేతురు దశదిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నివాళి అర్పించారు. పేతురు సంతాప సభ నిర్వహించారు. సభలో అనగానీ సత్యప్రసాద్ మాట్లాడుతూ కుటుంబంలో పెద్దవారిని కోల్పోవడం విచారకరమని అన్నారు. టిడిపి కుటుంబ సభ్యులు అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. సభలో అనగాని శివప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు రామాంజనే యులు, మాజీ వైస్ ఎంపీపీ కోపనాతి రాజశేఖర్, రెబ్బ ఇమ్మానియేల్, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు పాల్గొన్నారు.

9న ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 9న మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైఎస్సార్ ఆసరా 4వ విడత రుణమాఫీ చెక్కుల పంపిణీ నిర్వహిచ నున్నట్లు వెలుగు ఎపిఎం దుడ్డు మస్తానరావు తెలిపారు. వైసీపీ ఇంచార్జి పానెం చిన్న హనిమిరెడ్డి, సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తున్న మస్తానరావు

సహకారం వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

దాతల సహకారాన్ని విద్యార్థుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేరాల ఎఆర్ఎం హైస్కూల్ హెచ్ఎం బేతాళ సాల్మన్ అన్నారు. పాఠశాల్లోని 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు వూరా మస్తానరావు, శివరాజ కుమారి ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఇప్పటి వరకు 40పాఠశాలల్లో 2500మందికి పరీక్షా సామగ్రి అందజేశామని తెలిపారు. డీ ఆర్ డీఓ విశ్రాంత శాస్త్ర వేత్త అందె మురళీ వరప్రసాద్, నారాయణ, రాజేంద్ర ప్రసాద్, భాను చంద్ర మూర్తి పాల్గొన్నారు.

రమాబాయికి నివాళి అర్పిస్తున్న నాయకులు

రమాబాయికి ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

అంబేద్కర్ సతీమణి రమాబాయి 126వ జయంతి సందర్భంగా స్థానిక బంగళా రాడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు కులామతాలకు అతీతంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రమాబాయి ఆదర్శ మహిళ అనీ అన్నారు. ఆమె త్యాగం వలెనే అంబేద్కర్ గొప్ప చదువులు చదివి రాజ్యాంగన్ని వ్రాశారని అన్నారు. ఆమెకు పుట్టిన ఐదుగురు సంతానంలో నలుగురు బిడ్డలు సరైన ఆహారం, వైద్యం లేక మరణించినప్పటికి చలించకుండా కొండంత దుఃఖన్ని కడుపులో పెట్టుకొని భూదేవి అంత ఓర్పుతో కుటుంబాన్ని నడిపి అంబేద్కర్‌ను ప్రపంచ మేధావిగా నిలబెట్టిన మహసాధ్వి అని కొనియాడారు. కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, చెన్నుపల్లి నాగేశ్వర రావు, విశ్రాంత ఆర్జెడి ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మనం త్రిమూర్తులు, అన్నంనేని వెంకటరావు, విశ్రాంత హెచ్ఎం చెల్లుపాటి రామాంజనేయులు, బుద్ధిస్ట్ సొసైటీ అధ్యక్షులు బాబురావు, తెలగతోటి రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆసరా చెక్కు అందజేస్తున్న ఆమంచి కృష్ణమోహన్

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - చిన్నగంజాం

గత ప్రభుత్వాలకు భిన్నంగా 99శాతం హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని మాజీ ఎంఎల్ఎ, వైసిపి పర్చూరు ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మండల కార్యాలయ ఆవరణలో వరుసగా 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథక లబ్ధిదారులైన డ్వాక్రా మహిళలకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కడవకుదురు ఎంపీటీసీ ఆమంచి సుబ్బారావు, నల్లమోపు సుబ్బారెడ్డి, తిరుపతిరావు, వాటిపల్లి విజమరాంప్రసాద్, వైస్ ఎంపీపీ బాబురావు, రమణారెడ్డి, వెంకరెడ్డి, బాబు, మునిరత్నం, మేడికొండ సునీల్, కుక్కల రమణారెడ్డి, అక్కల చంద్ర, శీను, మోటుపల్లి ఎంపీటీసీ కోడూరి గోవింద్, బలరాం, గొర్లమురి రామకృష్ణ, రావూరి చౌదరి, ఎండిఓ తహశీల్దారు, ఎపిఎం కట్ట అంజిబాబు, ఈఓఆర్డి వేణు పాల్గొన్నారు.

బాబు షూరిటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు

అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పండి

ప్రజాశక్తి - మద్దిపాడు

టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేసిన అభివద్ధి పనులను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు అన్నారు. అన్నంగిలో మన ఊరు, మన తెలుగుదేశం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ రూ.25లక్షలకు పెంచామని ఆర్భాటం చేస్తున్న వీరికి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ నిలివేసిన సంగతి తెలియదాని ప్రశ్నించారు. నారిపెద్ది అనిల్, మండవ గోపి చంద్, చింతల శ్రీనివాసరావు, అన్నాబత్తిన శ్రీనివాసరావు, నారా సురేష్, రాయపాటి రమేష్, బసవయ్య పాల్గొన్నారు.

చతుర్ముఖ పోటీ తప్పదా.?

- వేడెక్కిన చీరాల రాజకీయం
- కాంగ్రెస్ పార్టీలో చేరనున్న పాలేటి
- ఇక్కడి నుంచే పోటీకి సిద్ధమవుతున్న ఆమంచి
- టిడిపి అభ్యర్థి ఖరారు కోసం మళ్లీ సర్వే

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల నియోజకవర్గంలో ఎన్నికల కాక మొదలైంది. స్థానిక రాజకీయాలు వేగమందుకున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం చీరాల నుంచి చతుర్ముఖ పోటీ తప్పేలా లేదని తెలుస్తోంది. వైసిపి నుంచి కరణం వెంకటేష్ పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ అధిష్టానం ఇప్పటికే సంకేతాలిచ్చింది. ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తానని చెబుతున్న మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలవనున్నట్లు తెలుస్తోంది. వైసిపి పర్చూరు ఇన్‌ఛార్జిగా వెళ్లిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఎన్నికల నాటికి చీరాల వచ్చి ఎన్నికల బరిలో నిలుస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు. టిడిపి నుంచి ఎంఎం కొండయ్యతో పాటు పలువురు చేనేత నాయకులు చీరాల నుంచి ఎన్నికల బరిలో నిలిచేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

చీరాల నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు పలువురు నేతలు ఉత్సాహం చూపుతున్నారు. వైసిపి నుంచి కరణం వెంకటేష్ పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ అధిష్టానం సంకేతాలిచ్చిన నేపథ్యంలో వెంకటేష్ ఎన్నికల పనుల్లో నిమగ్నమయ్యారు. కరణం బలరాం నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారినీ కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. టిడిపి తరపున ఎం.ఎం.కొండయ్య పార్టీ ఇన్‌ఛార్జిగా ఉండి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో కొండయ్యను టిడిపి తరపున ఎన్నికల బరిలో నిలపడమా లేక ఎవరైనా చేనేత వర్గానికి చెందిన వారిని పోటీకి తేవాలా అన్న విషయమై టిడిపి అధిష్టానం సర్వే చేపట్టింది. టిడిపి ఇన్‌ఛార్జి కొండయ్యతో పాటు చేనేత వర్గానికి చెందిన మునగపాటి వెంకటేశ్వరరావు.. ఇద్దరిపై సర్వే జరుపుతోంది. దీని ఆధారంగా ఒక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. దీంతో పాటు చీరాల సీటును పొత్తుల్లో భాగంగా జనసేన అడుగుతున్నట్లు చెబుతున్నారు. పొత్తులో చీరాల సీటును జనసేనకు కేటాయిస్తే మంగళగిరికి చెందిన చిల్లపల్లి శ్రీనివాస్ అభ్యర్థిగా వస్తారని చెబుతున్నారు. జనసేన చేనేత విభాగం అధ్యక్షునిగా ఉన్న శ్రీనివాస్ చీరాల నుంచి ఎన్నికల బరిలో ఉంటారని తెలుస్తోంది.

మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఈ పర్యాయం చీరాల నుంచి ఎన్నికల బరిలో ఉంటానని ప్రకటించి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. చీరాల నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన పాలేటికి నియోజకవర్గంలో విస్తృతంగా పరిచయాలున్నాయి. ఏదైనా పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. టిడిపి అగ్రనేతలతో పరిచయాలు ఉన్న పాలేటికి ఆ పార్టీ నుంచి పిలుపు వస్తుందని ఆయన అనుయాయులు భావించారు కానీ కాంగ్రెస్ పార్టీ నుంచి పాలేటికి పిలుపు వచ్చింది. ఈ పార్టీ నేతలు పాలేటితో పలు దఫాలుగా చర్చించినట్లు చెబుతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ కంటే పార్టీ తరపున పోటీ చేయడం మంచిదని భావించిన పాలేటి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నద్ధమయ్యారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బాపట్లలో నిర్వహించిన రోడ్ షో, సభలకు చీరాల నుంచి తన అనుచరులను పాలేటి పంపారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో పాలేటి చేరనున్నారు.

పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జిగా వెళ్లిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ చీరాల నుంచే ఎన్నికల బరిలో నిలవనున్నట్లు చెబుతున్నారు. గతంలో పోటీ చేసినట్లుగానే నవోదయం పార్టీ, ఆటో గుర్తుపై పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. వైసిపి అధిష్టానం రానున్న ఎన్నికల్లో చీరాల నుంచి బీసీ అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలపాలని ఆమంచి కోరుతున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. అలా అయితే తాను పర్చూరు నుంచి పోటీ చేస్తానని, చీరాల నుంచి బిసి అభ్యర్థికి మద్దతు ఇస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. కానీ చీరాల నుంచి కరణం వెంకటేష్ పేరును ఖరారు చేసిన క్రమంలో ఇప్పుడు మార్చడం కుదరదనేది వైసిపి అధిష్టానం నిర్ణయంగా తెలిపింది. అందువల్ల తాను పర్చూరుకు వైసిపి ఇన్‌ఛార్జిని మాత్రమేనని ఆమంచి స్పష్టం చేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు వేచి చూసి తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణ గురించి ఆమంచి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఆమంచిపై ఆశలు వదులుకున్న వైసిపి అధిష్టానం పర్చూరు నుంచి కొత్తగా కాపు సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని రంగంలోకి తెచ్చేందుకు కసరత్తు చేపట్టింది.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - సంతనూతలపాడు

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ పోటీలకు మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయరాజ్, గౌతమ్ శంకర్, చరణ్ కుమార్, కైలాష్ కుమార్, యశ్వంత్, అశోక్, మల్లికార్జున ఎంపికయ్యారు. వీరు ఈనెల 10నుండి 12వరకు కర్నూల్లో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల హాకీ పోటీలకు శతి, లోహిత, ఆయేషా ఎంపికయ్యారు. వీరు ఈనెల 9నుండి 11వరకు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఈటి టి రవికుమార్ (హాకీ రవి) తెలిపారు. పాఠశాల ఆవరణలో బుధవారం అభినందన సభ నిర్వహించారు. హెచ్ఎం డివిఎల్ నరసింహారావు, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, గ్రామాభివద్ధి కమిటీ నాయకులు గొడుగు మస్తాన్, ఓబుల్, జగన్, వెంకటేశ్వర్లు, జాకీర్ పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులను, పీఈటి రవికుమార్‌ను జిల్లా గేమ్స్ కార్యదర్శి కె వనజ అభినందించారు.

కాంగ్రెస్‌తోనే రాష్టాభివృద్ధి

ప్రజాశక్తి - రేపల్లె

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ ఇంచార్జీ కేసన రామ కోటేశ్వరరావు అన్నారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బాపట్లలో రోడ్డు షో సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణం, పోలవరం, విశాఖ ఉక్కు కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.

డ్వాక్రా మహిళల అభివృద్ధికి పెద్దపీట

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

డ్వాక్రా మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా అభివద్ధి చేయడమే సిఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆసరా చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. రూ.5కోట్ల 63లక్షల ఆసరా, రూ.6కోట్లు బ్యాంకి లింకేజీ రుణాలు, రూ.2కోట్లు శ్రీనిధి బ్యాంక్ రుణాలు, రూ.17కోట్ల 83లక్షల పీఎంఈజీవై రుణాల చెక్కులను మహిళలకు అందజేశారు. ఏపీఎం విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన సభలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జడ్పిటిసిలు మేకల శ్రీనివాసులు, మడతల కస్తూరిరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, పఠాన్ మహబూ, పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సిద్దు రమణారెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, కత్తులపల్లి రమణారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, చోడ రవి, ఏసి కత్తి కళ్యాణ్ పాల్గొన్నారు.

దద్దాలకు వైసిపి నేతల ఘన స్వాగతం

ప్రజాశక్తి - సిఎస్ పురంరూరల్

కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దర్గాల నారాయణ యాదవ్‌కు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. దద్దాల పరిచయ కార్యక్రమం స్థానిక ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు పామూరు రోడ్డులోని యోగితాత గాలి మిషన్ వద్ద ఆయనకు స్వాగతం పలికారు. సిఎస్‌పురం లోని ప్రధాన రోడ్డు గుండా ర్యాలీగా డిజిపేట రోడ్డులోని కళ్యాణ మండపం చేరుకున్నారు. అనంతరం వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సభలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, వైఎస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, పాలుగుల్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి (బన్నీ), జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జడ్పిటిసిలు మడతల కస్తూరిరెడ్డి, ఓకే రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్ధా రమణారెడ్డి, నారాయణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, కో ఆప్షన్ పఠాన్ మహబూ, కనిగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తులపల్లి రమణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వాడా లక్ష్మీరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, బర్రాజు రమనయ్య, పాలుగుల్ల మోహన్‌రెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, అంబాల శేఖర్‌రెడ్డి, సిహెచ్ రాధాకష్ణారెడ్డి, పులి మాల్యాద్రిరెడ్డి, పందిటి వెంగళరావు, భత్తుల మాలకొండయ్య, ముప్పాల్ల వసంతకుమార్, సూరిపోగు అంథోని, చోడ రవి, అద్దంకి రమణయ్య, అటేలయ్య, దుద్దుకూరు శ్రీనివాసులు, మిరియం వెంకటేశ్వర్లు, సన్నపురెడ్డి శివారెడ్డి, అంబటి కొండారెడ్డి, ఇర్రి కోటిరెడ్డి పాల్గొన్నారు.

దద్దాల నారాయణ యాదవ్‌కు వైసీపీ నేతల స్వాగతం

పరిచయ కార్యక్రమానికి దూరంగా అసమతి నేతలు

మండలంలోని వైసీపీ అసమ్మతి నాయకులు ఎంపీపీ మూఢమంచు వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, వైఎస్సార్‌టియుసి జిల్లా అధ్యక్షుడు మేకల చిన్న తిరుపతయ్య (బాలు), సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి, కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్భీ, బుజ్జి, డీజీ పేట ఎంపీటీసీ మితికెల ప్రభావతి గురవయ్య, వీరభద్ర వీరాంజనేయ స్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ మూరం మొరార్జీ, దనేంకుల నాగేంద్ర కార్యక్రమానికి దూరంగా వున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు కమిషనర్ ఎం జశ్వంతరావుకు బుధవారం వినతపత్రం అందజేశారు. ఆప్కాస్ కార్మికులకు దాదాపు 4నెలలుగా ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ కార్మికులకు జనవరి నెల వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కోవిడ్ కార్మికులకు 4, 6మాసాలపాటు వేతలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులకు పనిచేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన క్లయిమ్, పిఎఫ్ డబ్బులు ఇవ్వాలని కోరారు. జీఓ నెంబర్7 ప్రకారం కోవిడ్ కార్మికు లకు వేతనాలు ఇవ్వాలని కోరారు. పర్మినెంట్ శానిటరి ఇన్స్‌పెక్టర్ పోస్టులను భర్తీచేయాలని, అదనంగా ఉన్న మేస్త్రీలు, సూపర్ వైజర్లను తగ్గించాలని కోరారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ రికార్డులను సరిచేయాలని కోరారు. 4డివిజనలో తాత్కాలిక ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న కంకణాల ఆంజనేయులు మీద చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నారని, ఆయన మీద చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ రాష్ట్ర నాయకులు కె సామ్రాజ్యం, యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, నగర నాయకులు టి విజయ, ఆర్ రాములు, ఆర్ శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

యంత్ర పరికరాల పనితీరును వివరిస్తున్న ప్రతినిధులు

యంత్ర పరికరాలపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయ యంత్రాల మరమ్మత్తుల నిర్వహణపై నైపుణ్యాభివృద్ధి సంస్త, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి సౌజన్యంతో స్థానిక వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల్లో నిర్వహించిన రెండో రోజు శిక్షణ ముగింపు సభ బుధవారం నిర్వహించారు. సభలో కళాశాల అసోసియేట్ డీన్ స్మిత్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరలో వస్తున్న సాంకేతికను రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాలని అన్నారు. వ్యవసాయంలో సాంకేతికతపై స్థానిక వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల సహకారం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బి జాన్‌వెస్లీ, కెవిఎస్ రామిరెడ్డి, బి హరిబాబు, జాన్ డీర్ ట్రాక్టర్ల తయారీ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గోడౌన్ పరిశీలిస్తున్న ఆహార తనిఖీ అధికారి

రికార్డులను సక్రమంగా ఉంచాలి

ప్రజాశక్తి - పర్చూరు

ఆహార తనిఖీ అధికారి ప్రణీత్ శీతల పానీయాల గోడౌన్‌లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార లావాదేవీలు వివరాలు నమోదు సక్రమంగా ఉన్నట్లయితేనే గడువు తీరక ముందే ప్రజలకు అందించ గలుగుతామని వివరించారు. గడువు తీరిన పదార్థాలు అమ్మడం నేరమని అన్నారు. అవి విస్మరిస్తే వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. స్థానిక చీరాల రహదారిలోని శీతల పానీయాల గోడౌన్‌ను పదిశీలించి రికార్డులు సక్రమంగా లేని కారణంగా నోటీసు ఇచ్చారు. ఆయన రాకతో హొటళ్ళు అయన వెళ్ళే వరకూ మూత వేశారు.

సమావేశంలో నగర మేయర్ గంగాడ సుజాత

బాలినేని మీద బురదచట్లడం సరికాదు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మెప్మాలో రుణాల మంజూరులో అవినీతి జరిగిందని, దానికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి సంబదం ఉందని టిడిపి నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని నగర మేయర్ గంగాడ సుజాత తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాంకులు ఇచ్చే రుణాల్లో ఎలా అవినీతికి పాల్పడతారని ఆమె ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా బాలినేని శ్రీనివాసరెడ్డిమీద అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. కార్పొరేటర్లు చాండిల్య, నర్సయ్య పాల్గొన్నారు.

తహశీల్దారుగా నాగుల్‌మీరా కొనసాగింపు

ప్రజాశక్తి - సిఎస్ పురంరూరల్

ఎంవీకె సుధాకరరావును పొన్నలూరు మండలానికి బదిలీ చేసి నాగుల్ మీరాను ఇక్కడే కొనసాగిస్తూ అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఆ మేరకు సుధాకరావు బుధవారం పొన్నలూరు మండలానికి వెళ్లారు.

'గ్రామదర్శిని'ని చిత్తశుద్ధితో చేపట్టాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామదర్శిని కార్యక్రమాన్ని జిల్లా అధికారులు చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా చెప్పారు. అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడానికే గ్రామదర్శిని కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులుగా 70 మందిని నియమించామన్నారు. ఈనెల 9వ తేదీన 70 గ్రామాలలో అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు జిల్లాకు 3, 78,000 రాగా, 2.27 లక్షలు ఎందుకు పంపిణీ చేయలేదని అధికారులను కలెక్టర్ రంజిత్ బాషా నిలదీశారు. సమావేశంలో రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, డ్వామా పీడీ బి.అర్జున్ రావు, పి ఆర్ ఎస్ఈ హరేరామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ విధానం

అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

హోమ్ ఓటింగ్ విధానం అమలులోకి తెచ్చేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. హోమ్ ఓటింగ్ విధానం ప్రవేశపెట్టడానికి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. ఇందుకోసం అధికారులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. దివ్యాంగులు, 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు తమ ఓటు హక్కు ఇంటి వద్దనే వినియోగించుకోవడానికి నూతన విధానం ఎంతో ఉపకరిస్తుందన్నారు. సవరణ ఓటర్ల జాబితా ఎన్నికల సమయానికి సిద్ధం చేస్తామన్నారు. ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన జనవరి 22వ తేదీ నుంచి ఇప్పటివరకు 13,855 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తున్నామని ఆయన వివరించారు. జీవనోపాధి కోసం తాత్కాలికంగా విదేశాలకు వెళ్లిన ఓటర్లను ఓవర్సీస్ ఓటర్లుగా నమోదు చేశామన్నారు. ఓవర్సీస్ ఓటర్లు పర్చూరు నియోజకవర్గంలో 345 ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణపై యంత్రాగానికి శిక్షణ ఇవ్వడం కొరకు ప్రత్యేకంగా ఈవిఎం యంత్రాలను కేటాయిస్తామన్నారు. కొత్తగా వచ్చిన అధికారులు విధుల్లోకి వచ్చారని, క్షేత్ర స్థాయిలో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఎన్నికల విభాగం పర్యవేక్ష కులు కృష్ణకాంత్, బి.ఎస్.పి నాయకులు కె.కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు గంగయ్య, కాంగ్రెస్ నాయకులు రవి, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు మాల్యాద్రి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

గ్రామీణ యువత ఉపాధి పథకాలపై ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల యువకులకు నైపుణ్యాలపై అవగాహన కల్పన, వాటి పెంపుదల చర్యలపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివద్ధి, వ్యవస్థాపక శాఖ సహాయక మంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల యువకుల ఉపాధి పెంపుదలకు 'స్కిల్ ఇండియా మిషన్' అమలు చేస్తున్నామని, ఇందులో 'ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం" ద్వారా తక్కువ సమయంలో నైపుణ్యాభివద్ధి శిక్షణ ఇస్తున్నామన్నారు.

9, 10 తేదీలలో 'ప్రకాశం బాలోత్సవం'

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఈ నెల 9, 10 తేదీలలో ప్రకాశం బాలోత్సవంను ప్రథమ పిల్లల పండుగగా జిల్లాస్థాయిలో మొట్ట మొదటి సారిగా ఒంగోలు పివిఆర్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల ఆనందరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు. పిల్లలలో ఉండే సృజనాత్మకతను వెలికితీయాలనే తలంపుతో వివిధ సామాజిక సంఘాలు కలిపి.. ఈ బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో గతంలో ఎప్పుడూ ఇలాంటి బాలోత్సవాలను నిర్వహించలేదని వివరించారు. జిల్లాలోని 83 స్కూల్స్ నుంచి మూడు వేల ఐదు వందల మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. పాల్గొనే వారి పేర్లను ఈపాటికే రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. 32 రకాల అకడమిక్ కార్యక్రమాలు, 47 విభాగాలలో పోటీలు ఉంటాయని చెప్పారు. పది వేదికల మీద కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభాపాటవాలను ఈ బాలోత్సవం ద్వారా వెలియతీయనున్నామని తెలిపారు. బాలోత్సవం కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి వరకు విభాగాల వారీగా కార్యక్రమాల నిర్వహణ ఉంటుందన్నారు. 100 మంది ఉపాధ్యాయులు, వందల మంది వాలంటీర్లు ఈ బాలోత్సవం నిర్వహణ కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ప్రథమ పిల్లల పండుగను జయప్రదం చేయాలని కోరారు. వివిధ విభాగాలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని, పాల్గొన్నవారికి అభినందన పత్రాలు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కొమ్మోజి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు డి వీరాంజనేయులు, జిల్లా నాయకులు ఎస్ రవి, బాలోత్సవం నిర్వాహకులు లక్ష్మీనారాయణ, రామరాజు, వి బాలకోటయ్య, కెఎఫ్‌బాబు, సిహెచ్ వినోద్, దామా శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాటిబండ్ల ఆనందరావు

అవగాహన సదస్సుకొస్తే అరెస్టు చేశారు..

- 'చలో విజయవాడ'కు వెళతారని ఆశాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- స్టేషన్‌లో రాత్రి వరకు నిర్బంధం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

కనీస వేతనాలు అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలనే పలు డిమాండ్లతో ఆశా కార్యకర్తలు చలో విజయవాడ కార్యక్రమం చేపట్టారు. ఆశాలు విజయవాడకు వెళ్లకుండానే పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నులిపురుగుల నివారణ దినోత్సవంపై అవగాహన సదస్సుకు హాజరైన ఆశాలను పోలీసులు బలవంతంగా నిర్బంధించి పోలీస్‌స్టేషన్ కు తరలించారు. దీనిని సిపిఎం భట్టిప్రోలు మండల శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాయకులు జి.సుధాకర్, ఎం.సత్యనారాయణ, పి.మనోజ్ తెలిపారు. సమావేశంలో ఉన్న ఆశావర్కర్లను పోలీసులు బలవంతంగా స్టేషన్‌కు తరలిస్తుంటే కనీసం సమావేశానికి పిలిపించిన వైద్యురాలు పద్మజ సమావేశమయ్యే వరకు నిర్బంధించటానికి వీల్లేదని పోలీసులను వారించకుండా.. వారికి అప్పగించిందని విమర్శించారు. పోలీసులకు అప్పగించడానికే సమావేశానికి పిలిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పోలీసులు నిర్బంధించటం హేయమైన చర్యని ఆశావర్కర్లు ఆందోళన వ్యక్తం చేశారు. వేమూరు, అమతలూరు మండలాల్లో కూడా ఆశావర్కర్లను పోలీసులు బలవంతంగా నిర్బంధించి స్టేషన్‌కు తరలించడం సరైనది కాదని వేమూరు సిఐటియు నాయకులు బి.అగస్టీన్ అన్నారు.

రేపల్లె: చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా ఆశా కార్యకర్తలను రేపల్లె పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. రాత్రి ఎనిమిది గంటల వరకు ఆశాలను పోలీసులు స్టేషన్‌లోనే ఉంచారు. 8.30 సమయంలో విడుదల చేశారు. ఆశాలను అరెస్టు చేయడాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ తీవ్రంగా ఖండించారు.

వేటపాలెం: ఆశా కార్యకర్తలను పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి.. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సచివాలయాలలో విధులలో ఉన్న ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడం పట్ల ఆశా కార్యకర్తలు తీవ్రంగా మండిపడ్డారు.

మేదరమెట్ల: ఆశావర్కర్లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులుని కూడా అదుపులోకి తీసుకున్నారు.

మార్కాపురం: చలో విజయవాడకు వెళ్లనీయకుండా ఉండేందుకు పోలీసులు ఎనిమిది మంది ఆశావర్కర్లను, ఇద్దరు సిఐటియు నాయకులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టులను సిఐటియు తీవ్రంగా ఖండించింది.

బాపట్ల: ఆశావర్కర్ల చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకు సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్‌కు బాపట్ల పట్టణ పోలీసులు బుధవారం నోటీసు అందజేశారు. బుధ, గురువారాలు ఉదయం, సాయంత్రం పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు.

మార్కాపురంలో పోలీసుల అదుపులో సిఐటియు నేతలు, ఆశాలు

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చండి

3వ రోజుకి పెన్షనర్ల నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

న్యాయమైన పెన్షనర్ల డిమాండ్లను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారు మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలు పరిష్కారం కోరుతూ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షలు బుధవారం 3వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమానికి టివిఆర్ సుబ్బారావు అధ్యక్షత వహించారు. నిరాహార దీక్షలను ప్రారంభించిన మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల పెండింగ్ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరారు. దీక్షలను ఉద్దేశించి వి.మాలకొండారెడ్డి, వి.కృష్ణమూర్తి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.పేరయ్య, ఏవి పుల్లారావు ప్రసంగించారు. కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి శేషయ్య, సిహెచ్.రాంబాబు, కోశాధికారి ఎస్ వి శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు యు బ్రహ్మయ్య, ఎం శ్రీనివాసరావు, కె. కొండలరావు పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి